


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
వైఎస్ఆర్ కడప
శనివారం 03 మే 2025
పేజీలు - 8

# డిమాండ్.. కోతలు.. ఉక్కిరిబిక్కిరి!

- జిల్లాలో అనూహ్యంగా పెరుగుతున్న విద్యుత్ వినియోగం
- రోజుకు 12 లక్షల యూనిట్లు అదనం
- అప్రకటిత విద్యుత్ కోతలతో అల్లాడిపోతున్న ప్రజలు
- సాంకేతిక కారణాలు చూపి గంటల తరబడి అనధికార కోత

కడప బ్యూరో - మేజర్‌న్యూస్

ఎండలు మండుతున్నాయి. జిల్లాలో విద్యుత్ వినియోగం రెండు నెలలుగా అనూహ్యంగా పెరిగిపోతోంది. ఏసీలు, ఎయిర్ కూలర్లు, ఫ్యాన్లు, ఫ్రిడ్జ్‌లు వంటి శీతలీకరణ వస్తువుల వాడకం ఎక్కువైంది. ఫలితంగా గృహాలతో పాటు వ్యవసాయ, పారిశ్రామిక రంగాల్లోనూ విద్యుత్ వినియోగం అధికమైంది. జిల్లాలో ప్రతి రోజూ 12 లక్షల యూనిట్ల మేర అదనపు డిమాండ్ ఏర్పడినట్లు తెలుస్తోంది. దీనికి తగ్గట్టు విద్యుత్ శాఖ అధికారులు ఏర్పాట్లు చేశామని చెబుతున్నా కోతలు మాత్రం తప్పటం లేదు. జిల్లా వ్యాప్తంగా పల్లె.. పట్టణ.. నగర ప్రాంతాలు అనే తేడా లేకుండా అనధికార విద్యుత్ కోతలు అధికమయ్యాయి. కారణం ఏదైనా గంటల తరబడి అప్రకటిత కోతలు కొనసాగుతున్నాయి. రాబోయే రెండు నెలల్లో ఈ డిమాండ్ మరింత పెరిగే అవకాశం ఉన్నట్లు అధికారులు భావిస్తున్నారు. కానీ ఎండల వేడిమి, ఉక్కపోతలతో ప్రజలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు.

2లో

## కన్నుల పండుగగా శివకేశవుల రథోత్సవాలు

జనసంద్రమైన పుష్పగిరి క్షేత్రం
సతీసమేతంగా స్వామివార్ల దర్శనం..



**వల్లూరు, మేజర్‌న్యూస్ :** వార్షిక బ్రహ్మోత్సవాల్లో ప్రధాన ఘట్టం శివ కేశవుల రథోత్సవాలను తిలకించేందుకు తరలివచ్చిన భక్తులతో శుక్రవారం పుష్పగిరి పుణ్యక్షేత్రం జనసంద్రమైంది ఈ రథోత్సవాలను తిలకించేందుకు పెద్ద ఎత్తున మహిళలు ప్రజలు ఆలయ మాడ వీధుల్లో బార్లు తిరి ఉన్నారు, ఉదయం శ్రీ కామాక్షి సమేత వైద్యనాథేశ్వరస్వామి రథోత్సవాన్ని నిర్వహించారు, పుష్పగిరి పీఠాధిపతి అభినోదండ శ్రీ శ్రీ శ్రీ విద్య శంకరా భారతి స్వాములవారు రథోత్సవానికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం భక్తులు రథాన్ని లాగారు శివనామస్మరణతో రథోత్సవ వేడుకలు మారుమెగిపోయాయి, ఈ రథోత్సవాలను ..మిగతా 2పేజీలో

## ఇచ్చిన హామీలు అమలు చేయలేని చంద్రబాబు

4లో

## రైల్వే స్టేషన్లో పట్టుబడ్డ అక్రమ మద్యం

7లో

## వేంపల్లె మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలి

4లో

## నష్టపోయిన అరటి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి తులసి రెడ్డి



**వేంపల్లి, మేజర్‌న్యూస్:** గాలి, వానకు నష్ట పోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు తులసి రెడ్డి, పులివెందుల అసెంబ్లీ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ సమన్వయ కర్త ధ్రువ కుమార్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. బుధ, గురు వారాలలో వీచిన పెను గాలులకు వేంపల్లి మండలంలో అరటి పంట ...మిగతా 2పేజీలో

## పకడ్బందీగా ఆరాధ ఉత్సవాలు

ఆర్డీవో చంద్రమోహన్, డిఎస్పీ రాజేంద్రప్రసాద్




బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్ : ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన కాలజ్ఞాన సృష్టికర్త జగద్గురు శ్రీ శ్రీ శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి మఠము నందు 4వ తేదీ నుండి 9వ తేదీ వరకు ఆరు రోజులు పాటు జరుగు 332వ ఆరాధన గురు పూజ మహోత్సవాలను భక్తులకు అన్ని సౌకర్యాలతో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు ...మిగతా 2పేజీలో

## పోలీసుల ముమ్మర తనిఖీలు

రంగంలోకి రక్షక్, బ్లూ కోల్ట్, స్పెషల్ పార్టీ బలగాలు



2లో

## నష్టపోయిన అరటి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

(మొదటి పేజీ తరువాయి)

తీవ్రంగా దెబ్బతినడంతో శుక్రవారం కాంగ్రెస్ నాయకులు దెబ్బతిన్న అరటి తోటలను పరిశీలించి రైతులతో ,కౌలు రైతుల తో మాట్లాడారు. ఎకరాకు రెండు లక్షల రూపాయల వరకు పెట్టుబడి పెట్టామని,పంట చేతికొచ్చే సమయంలో అకాల వర్షానికి,పెను గాలికి పూర్తిగా నేలమట్టం అయిందని ప్రభుత్వం ఆదుకోకపోతే ఆత్మహత్యే తమకు శరణ్యమని కౌలు రైతులు రామ గంగి రెడ్డి,గజ్జల ఈశ్వర్ రెడ్డి వాపోయారు. ప్రభుత్వం ఎకరాకు కనీసం రు 50 వేలు పెట్టుబడి సాయం అందించాలని, అలాగే అరటి పిలకలను కూడా ఉచితంగా సరఫరా చేయాలని తులసి రెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు డాక్టర్ సుబ్రమణ్యం, వేంపల్లి మండల శాఖ అధ్యక్షుడు రామకృష్ణ, అమర్‌నాథ్ రెడ్డి, ఉత్తన్న, వేమా, అశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీసుల ముమ్మర తనిఖీలు

కడప క్రైమ్ - మేజర్‌న్యూస్ : జిల్లా ఎస్పీ ఇ.జి అశోక్ కుమార్ ఆదేశాల మేరకు శుక్రవారం సాయంత్రం శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా నగరంతో పాటు జిల్లాలోని ప్రధాన పట్టణాలలోని అన్ని కూడళ్లలో ముమ్మరంగా తనిఖీలు నిర్వహించి జల్లెడ పట్టారు. ఎస్.ఐ / సి.ఐ ఆధ్వర్యంలో ఒక ఏ.ఎస్.ఐ, హెడ్ కానిస్టేబుల్, ఇద్దరు కానిస్టేబుళ్లు జిల్లాలోని ప్రధాన కూడళ్ళు, రద్దీ ప్రదేశాల్లో ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. రక్షక్, బ్లూ కోల్ట్స్, స్పెషల్ పార్టీ బలగాలు కూడా తనిఖీ ప్రక్రియలో పాల్గొన్నాయి. కడప నగరంలోని దేవుని కడప, అల్మాస్ పేట సర్కిల్, అగాడి, బిల్టప్, ఐ.టి.ఐ సర్కిల్, ఎర్రముక్కపల్లి సర్కిల్, అంబేద్కర్ సర్కిల్, అప్సర సర్కిల్, సెవెన్ రోడ్స్, పాత బస్సు స్టాండ్, రవీంద్ర నగర్, పెద్ద దర్గా, అన్నమయ్య సర్కిల్, మహావీర్ సర్కిల్, గోకుల్ సర్కిల్ లలో ఏక కాలంలో తనిఖీలు నిర్వహించారు. ప్రొద్దుటూరు పట్టణంతో పాటు పట్టణాల్లోని ప్రధాన కూడళ్ళు, రద్దీ ప్రదేశాల్లో కూడా ముమ్మరంగా తనిఖీలు నిర్వహించారు. అనుమానాస్పద వ్యక్తులను విచారించారు. వారి వివరాలకై ఆరా తీశారు. లగేజిని క్షుణ్ణంగా తనిఖీ చేశారు.

# డిమాండ్.. కోతలు.. ఉక్కిరిబిక్కిరి!

(మొదటి పేజీ తరువాయి)

జిల్లాలో ఎండలు మండుతున్నాయి. ఉష్ణోగ్రతలు 45 డిగ్రీలకు చేరింది. రానున్న రోజుల్లో ఇవి మరింత పెరిగే అవకాశం ఉంది. ఎండల వేడిమిని తట్టుకునేందుకు ప్రజలు శీతలీకరణ వస్తువులను అధికంగా వినియోగిస్తున్నారు. ప్రధానంగా ఏసీలు, ఎయిర్ కూలర్లు, ఫ్యాన్లు ప్రతి ఇంటా తప్పని సరి అయిపోయింది. ఉదయం లేచింది మొదలు ప్రతి ఒక్కరు ఎండ, ఉక్కపోతల నుంచి ఉపశమనం పొందేందుకు వీటిపైనే ఆధారపడుతున్నారు. ఫలితంగా విద్యుత్ వినియోగం పెరిగిపోతోంది. రెండు నెలలుగా జిల్లాలో విద్యుత్ వినియోగం అనూహ్యంగా పెరిగింది. ఫలితంగా రోజుకు రూ.12 లక్షల యూనిట్ల చొప్పున విద్యుత్ వినియోగం అదనపు పెరిగినట్లు తెలుస్తోంది. రాబోయే రోజుల్లో మరో రెండు మిలియన్ల యూనిట్ల మేర విద్యుత్ వినియోగం పెరిగే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. వాస్తవానికి గత ఏడాది ఏప్రిల్ నెలకు 15.25 మిలియన్ యూనిట్ల వినియోగం కాగా, ప్రస్తుతం ముగిసిన నెలలో జిల్లాలో 16.53 మిలియన్ యూనిట్లు విద్యుత్ వినియోగం జరిగినట్లు తెలుస్తోంది. అంటే 1.3 మిలియన్ యూనిట్లు డిమాండ్ పెరిగినట్లు స్పష్టంగా తెలుస్తోంది. మే, జూన్ రెండు నెలల్లో విద్యుత్ వినియోగం మరింత పెరిగే అవకాశం ఉనట్లు అధికారులు భావిస్తున్నారు. అయితే డిమాండ్‌కు తగ్గట్టు విద్యుత్ సరఫరా చేసేందుకు ఆ శాఖ అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. కానీ కోతలు తప్పటం లేదు. ఓవర్లోడ్ ఇతర సమస్యల కారణంగా విద్యుత్ అంతరాయాలు ఏర్పడుతున్నాయా? లేదా అని అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. జిల్లాలో నిరంతరాయ విద్యుత్ సరఫరా చేసేందుకు తీవ్రంగానే కృషిచేస్తున్నారు. ఇప్పటికే జిల్లాలోని కీలకమైన కడప, ప్రొద్దుటూరు, మైదుకూరు, పులివెందుల డివిజన్లలో క్రమబద్ధీకరణ పనులు చేస్తున్నట్లు అధికారులు చెబుతున్నారు. ట్రాన్స్‌ఫార్మర్లు, విద్యుత్ లైన్లను పరిశీలించి అవసరమైన ప్రాంతాల్లో కొత్తవాటిని ఏర్పాటు చేస్తున్నారు. ఓవర్‌లోడు దృష్ట్యా అవసరమైన చోట కొత్త ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలుస్తోంది. అయితే అనూహ్యంగా పెరిగిన డిమాండ్‌తో అధికారులు ఇబ్బందులు పడుతున్నారు.

**గంటల తరబడి అనధికార కోతలు..**

ఎండల వేడిమి, ఉక్కపోతలతో ప్రజలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. ఫలితంగా ఏసీలు, కూలర్లను ఆశ్రయిస్తున్నారు. కానీ అదే సమయంలో విద్యుత్ కోతలతో ప్రజల్లో అసహనం కనిపిస్తోంది. ఎటువంటి ముందస్తు సమాచారం లేకుండానే గంటలతరబడి అనధికార కోతలు పెడుతున్నారు. పల్లె.. పట్టణం.. నగరం అనే తేడా లేకుండా వేలాపాలా లేకుండా కోతలు సాగుతున్నాయి. జిల్లా కేంద్రమైన కడపలో సైతం కోతలు అధికంగా ఉన్నాయి. ఒక ఫీడర్‌లో విద్యుత్ ఉంటే మరో ఫీడర్‌లో విద్యుత్ ఉండదు. రాత్రి, తెల్లవారు జామున అప్రకటిత కోతలు విధిస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఈ అంతరాయం మరింత అధికంగానే ఉంటోంది. విద్యుత్ సిబ్బందిని ప్రశ్నిస్తే సాంకేతిక కారణాలు భూచిగా చూపుతున్నారు. సబ్ స్టేషన్ల మరమ్మతులు, చెట్ల కొమ్మల తొలగింపు, స్తంభాల ఏర్పాటు, లైన్ మరమ్మతులు అంటూ విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నారు. గట్టిగా గాలి వీచినా.. చిన్న వర్షం వచ్చినా.. రిపేర్లు వచ్చినా కోతలు అదనంగా ఉంటాయి. రూరల్ పరిధిలో మరమ్మతుల పేరుతో వివిధ ప్రాంతాల్లో రిపేర్లు చేస్తున్నట్లు ప్రకటించి, నిత్యం గంటల పాటు కరెంట్ కోత విధించడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. చిన్న ఫీడర్ అయినా, పెద్ద ఫీడర్ అయినా గంటల పాటు అన్ని సర్వీసులకు విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నారు. ఉష్ణోగ్రతల కారణంగా చిన్న మధ్యతరగతి పరిశ్రమలు కూడా రాత్రి వేళల్లోనే పనిచేస్తున్నాయి. కానీ ఆసమయంలో విద్యుత్ అంతరాయం కారణంగా పరిశ్రమ నిర్వాహకులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి ఉన్నతాధికారులతో చర్చించి డిమాండ్‌కు తగ్గట్టు విద్యుత్ కోటాను పెంచుకోవాల్సి ఉంది. లేకుంటే జిల్లా ప్రజలు అనధికార విద్యుత్ కోతలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొక తప్పదు.

## అసంఘటిత కార్మికుల అవగాహన వారోత్సవాలు




కడప, మేజర్‌న్యూస్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ అమరావతి వారి ఆదేశానుసారంగా, చైర్మన్ కం జిల్లా ప్రధాన న్యాయమూర్తి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కడప డాక్టర్ సి.యామిని వారి సూచనల మేరకు, ఎస్.బాబా ఫకృద్దీన్, సెక్రటరీ-కం-సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కడప వారు వివిధ రంగాలలో పనిచేస్తున్న అసంఘటిత కార్మికులకు అవగాహన కార్యక్రమాలు వారోత్సవాలను మే 1వ తేదీ నుండి నుండి 07వ తేదీ వరకు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్నామన్నారు. రెండవ రోజు అయిన 02-05-2025 వ తేదీన కడప నగరం సంధ్యా సర్కిల్ నందు అసంఘటిత కార్మికులకు / భవన నిర్మాణ కార్మికులు, గృహ కార్మికులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా మాట్లాడుతూ చట్టపరమైన సహాయం, ఆస్తి వివాదాలు, బాల కార్మికులు, ఉద్యోగి-యజమాని సమస్యలు, అసంఘటిత కార్మికులు ఈ-శ్రమ కార్డుల పట్ల అవగాహన పెంచుకోవాలి, ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి, అసంఘటిత కార్మికుల యొక్క సమస్యలను గుర్తించడం వారికి తగు న్యాయ సహాయం అందించడం, ఉచిత న్యాయ సహాయము, లీగల్ సర్వీసెస్ హెల్ప్ లైన్ నెంబర్ 15100 మొదలగు అంశాలపై అవగాహన కలిగించారు. కనీస వేతనాల చట్టం మరియు పని వేళలు మొదలగు వాటిని వివరించారు, ఉద్యోగుల ప్రావిడెంట్ ఫండ్ మరియు ఇతర నిబంధన చట్టం గురించి వివరించారు, ఉచిత న్యాయ సహాయం గురించి వివరించారు, న్యాయసేవాధికార సంస్థ యొక్క విధి విధానాలు తెలియజేశారు, పార లీగల్ వాలంటీర్ లు, ప్యానల్ న్యాయవాదుల , లీగల్ ఎయిడ్ క్లినిక్స్, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ సిస్టం యొక్క విధి విధానాలు తెలియజేశారు. లోక్ అదాలత్, లోకాయుక్త, ఉపయోగాలు తెలియజేశారు. ఏమైనా సమస్యలు ఉంటే జిల్లా న్యాయసేవాధికార సంస్థ, కడప వారి దృష్టికి తీసుకొని రావచ్చును అన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ లేబర్ అధికారి శ్రీనివాసులు, పారా లీగల్ వాలంటరీలు జిలాని మరియు సురేష్ సహాయం మరియు అసంఘటిత కార్మికులు పాల్గొన్నారు

# పకడ్బందీగా ఆరాధ ఉత్సవాలు

(మొదటి పేజీ తరువాయి)

జరగకుండా పటిష్టమైనటువంటి బందోబస్తుతో అన్ని శాఖల వారి సమన్వయంతో పకడ్బందీగా నిర్వహించాలని ఆర్డీవో చంద్రమోహన్ తెలిపారు. శుక్రవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయం నందు వివిధ శాఖల జిల్లా అధికారులతో సమావేశం ఏర్పాటు చేశారు ఈ సమావేశాన్ని ఉద్దేశించి ఆర్డీవో చంద్రమోహన్ మాట్లాడుతూ ఈ మాసంలో జరిగే అతిపెద్ద ఉత్సవాల్లో బ్రహ్మంగారి ఆరాధన గురు పూజ మహోత్సవాలు ఒకటని ఈ ఉత్సవాలకు జిల్లా నుండే కాకుండా వివిధ రాష్ట్రాల భక్తులు బ్రహ్మంగారి దర్శనానికి విచ్చేస్తారని ఆ భక్తులను దృష్టిలో ఉంచుకొని భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని సౌకర్యాలతో వచ్చిన భక్తులు స్వామివారిని దర్శించుకునే అవకాశాన్ని కల్పించాలని కనుక అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ఈ పనులు చేయగలమని కావున వివిధ శాఖల అధికారులు అందరూ కూడా తమ తమకు కేటాయించిన విధులను బాధ్యతాయుతంగా నిర్వహించి ఆరాధన గురుపూజ మహోత్సవాలను విజయవంతం చేయాలని ఆయన తెలిపారు. అనంతరం మైదుకూరు డిఎస్పి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ వచ్చిన భక్తులకు సరైన సమయంలో దర్శన భాగ్యం కలిగే విధంగా తగు ఏర్పాట్లను చేస్తున్నామని అలాగే బ్రహ్మంగారి రథోత్సవం రోజున ప్రజల రద్దీ దృష్టి ఉంచుకొని పటిష్టమైనటువంటి పోలీస్ బందోబస్తు మధ్య ఏర్పాట్లను చేస్తున్నామని ఆయన తెలిపారు మఠం ఫిట్ పర్సన్ శంకర్ బాలాజీ మేనేజర్ ఈశ్వరయ్య చారి మాట్లాడుతూ వివిధ రాష్ట్రాల నుండి స్వామివారి దర్శనం కోసం వచ్చే భక్తుల కోసం ఈ ఆరాధన గురుపూజ మహోత్సవాల సందర్భంగా అన్ని ఏర్పాట్లు చేశామని ఎటువంటి ఇబ్బందులు లేకుండా భక్తులు సకాలంలో స్వామివారి దర్శనం చేసుకునే విధంగా ఏర్పాట్లన్నీ పూర్తి చేస్తున్నామని అందులో భాగంగా వేసవిని దృష్టిలో ఉంచుకొని చలువ పందిళ్లను ఏర్పాటు చేయడం చల్లటి నీటిని అలాగే మజ్జిగ ప్యాకెట్లను భక్తులకు ఏర్పాటు చేశామని అంతేకాకుండా రద్దీని దృష్టిలో ఉంచుకొని ప్రత్యేక క్యూ లైన్ లను ఏర్పాటు చేస్తూ విఐపి క్యూ లైన్ లను కూడా ఏర్పాటు చేశామని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో డిపిఒ రాజ్యలక్ష్మి డి ఎల్ డి వో శ్రీనివాసులు ఎక్సైజ్ సూపరిండెంట్ వినోద్ కుమార్ దేవాలయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ మల్లికార్జున ప్రసాద్ బ్రహ్మంగారిమఠం తాసిల్దార్ దామోదర్ రెడ్డి ఎంపీడీవో వీర కిషోర్ అలాగే ఫారెస్ట్ డిపార్ట్మెంట్ అధికారులు విద్యుత్ శాఖ అధికారులు రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

# కన్నుల పండుగగా శివకేశవుల రథోత్సవాలు

(మొదటి పేజీ తరువాయి)



తిలకించేందుకు జిల్లా నలుమూలల నుంచే కాకుండా చుట్టుపక్కల గ్రామాల నుంచి వేల సంఖ్యలో భక్తులు తరలివచ్చారు, సాయంత్రం శ్రీదేవి భూదేవి సమేత శ్రీ లక్ష్మీ చెన్నకేశవస్వామి రథం లో కొలువై భక్తులకు దర్శనమిచ్చారు, రథోత్సవానికి నిర్వహించాల్సిన సంప్రదాయ పూజా కార్యక్రమాలు అనంతరం శ్రీలక్ష్మీ చెన్నకేశవుని రథం కదిలింది చెన్నకేశవ గోవిందా అంటూ భక్తులు నీరాజనాలను పలుకుతూ ఆలయ మాడవీధుల గుండా ముందుకు కదిలించారు, వేళతాళాలు మంగళ వాయిద్యాలు భక్తుల కోలాహలం నడుమ రథోత్సవ వేడుకలు కన్నుల పండుగగా సాగాయి, ఈ రథోత్సవంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా వల్లూరు ఎస్ఐ పెద్ద ఓబన్న ఆధ్వర్యంలో పటిష్ట పోలీసు బందో బస్తును నిర్వహించారు, భక్తులు రథాలను లాగేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను ఎస్ఐ సూచనలు చేస్తూ పర్యవేక్షించారు, రథోత్సవాన్ని తిలకించేందుకు వచ్చిన భక్తులకు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు,


# త్రిబుల్ ఐటీలో ఉచిత మెగా కంటి వైద్య పరీక్ష శిబిరం

**వేంపల్లె, మేజర్‌న్యూస్:** ఇడుపులపాయ ఆర్కే వ్యాలీ త్రిబుల్ ఐటీ లో ఉచిత మెగా కంటి వైద్య పరీక్ష శిబిరం నిర్వహించినట్లు డైరెక్టర్ ఏవీఎస్ కుమారస్వామి గుప్తా పేర్కొన్నారు. శుక్రవారం క్యాంపస్ లోని భౌతిక శాస్త్ర విభాగం, ఎన్ఎస్ఎస్ సహకారంతో కళాశాల ప్రాంగణంలో తిరుపతికి చెందిన ఇస్కాన్ హరే కృష్ణ నేత్రాలయం వారిచే ప్రశంసనీయమైన కంటి పరీక్షా శిబిరం ఏర్పాటు చేశారు. అనంతరం విద్యార్థులు సిబ్బందికి అవసరమైన కంటి పరీక్షలు సంరక్షణ సేవలను అందించారు. మే1,2 తేదీలలో రెండు రోజులు పాటు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు సిబ్బంది సమాజం నుండి ఆసక్తి గల వ్యక్తుల యొక్క కంటిచూపు గొప్ప మార్పు చూపిస్తుందని తెలిపారు. విద్యార్థులు రాత్రిపూట పట్టణం చేయడం సెల్ఫోన్ వాడకం వలన కంటి చూపులో వచ్చే మయోపియా, ఐఫో రోఫియా, ఆస్టి గ్మాటిజం, లాసిక్, ఐసిఎల్ చికిత్స వ్యత్యాసాల కోసం ఇంప్లాంటబుల్ కొలమర్ లెన్స్ (ఐసిఎల్) సర్జరీపై జాగ్రత్తలు సూచనలు, చిట్కాలను హరే కృష్ణ నేత్రాలయ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ సిద్ధార్థ రెడ్డి, బత్తుల అనిల్ కుమార్‌లు క్లుప్తంగా వివరించారు. విద్యార్థులు అధ్యాపకులు అధిక సంఖ్యలో పాల్గొని కంటి పరీక్షలు చేయించుకున్నారని తెలిపారు. కంటి ఆరోగ్యము శ్రేయస్సు యొక్క ప్రాధాన్యతను



విద్యార్థుల కే కాకుండా కంటి జబ్బులు రాకుండా సమాజాన్ని ప్రోత్సహించడంలో ఇలాంటి పరీక్షలు రక్షణా శిబిరాలు ఎంతో ఉపయోగపడతాయని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్జీయూకేటీ రిజిస్టర్ అమరేంద్ర కుమార్, అసిస్టెంట్ ప్రొఫెసర్ అనిల్ కుమార్ రెడ్డి, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ దీప్తి, భౌతిక శాస్త్ర విభాగ అధిపతి జి కార్తీక్ కుమార్ రెడ్డి, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉగ్రవాదులు భారతీయులను చంపడం దారుణమైన చర్య



**వేంపల్లె, మేజర్‌న్యూస్:** కాశ్మీర్ లోని పేహల్గాంలో ఉగ్రవాదులు భారతీయులను చంపడం దారుణమైన చర్య అని ఎంపీటీసీ రహంతుల్లా ఖాన్ పేర్కొన్నారు. శుక్రవారం పకీరు పల్లెలో పాకిస్తాన్ ముర్దాబాద్ అంటూ ముస్లిం మైనార్టీలు నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాకిస్తాన్ ఉగ్రవాదులకు కులము మతము మంచి చెడు జాలి దయ అసలు ఉండవని తెలిపారు. కావున ఈ సంఘటనను యావత్ ముస్లిం సమాజం ఖండిస్తోందని చెప్పారు. అనంతరం జిల్లా జమాతే ఆహాలే హదీస్ అధ్యక్షులు బషీర్ మౌలానా మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఇలాంటి సంఘటనలు మళ్ళీ మళ్ళీ పునరావృతం కాకుండా ఉగ్రవాదులకు సరైన సమాధానం చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఎవరైనా ఒక మానవాళిని చంపితే సర్వకోటి మానవులను చంపినట్లేనని ఇస్లాం చెబుతోందని ఆయన పేర్కొన్నారు. ఇలాంటి సంఘటనలు జరిగినప్పుడు కులమతాలకు అతీతంగా అందరూ కలిసికట్టుగా దేశ రక్షణకై ఇలాంటి ఉన్మాద చర్యలను ఖండించాలన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లింలు, పెద్దలు పాల్గొన్నారు.

# టెన్త్‌లో కడప జిల్లా టాపర్ జోషికకు ఘన సన్మానం

## మారుమూల గ్రామాల్లోని మట్టిలోమాణిక్యాలను వెలికితీయాలి : మండల విద్యాశాఖాధికారులు

సింహాద్రిపురం మేజర్ న్యూస్ మారుమూల గ్రామాలలో కొంతమంది ప్రతిభా వంతులైన విద్యార్థులు ఉంటారని, వారిలో దాగి వున్న అంతర్గత నైపుణ్యాలను వెలికితీస్తే, దేశానికి ఉపయోగపడే శాస్త్ర వేత్తలను, ఐఏఎస్ అధికారులను, ప్రముఖ క్రీడాకారులను తయారు చేయవచ్చని, మట్టిలోఉన్న మాణిక్యా లను గుర్తించడం ఉపాధ్యాయుల బాధ్యతఅని, సానపట్టిన వజ్రం ప్రకాశవంతంగా తయారవు తుందని, ఉపాధ్యాయులు ఈదిశగా ప్రయ త్నించి దేశానికి కీర్తితెచ్చే అబ్దుల్ కలాం లాంటి వ్యక్తులను తయారు చేయాలని మండల విద్యాశాఖ అధికారులు పేర్కొన్నారు. ఇటీవల వెలువడిన పదవతరగతి ఫలితాల్లో సింహాద్రిపురం మండలం రావులకొలను జిల్లాపరిషత్ హైస్కూలు విద్యార్థిని పల్లేటి జోషిక 595 మార్కులు సాధించి, ప్రభుత్వ పాఠశాలల విభాగంలో జిల్లా ఫస్ట్ ర్యాంక్, అదేవిధంగా రాష్ట్రస్థాయిలో మూడవ ర్యాంకు సాధించిన సందర్భాన్ని పురస్కరించుకొని, స్థానిక మార్కెట్ ఆంజనేయస్వామి గుడివద్ద ఉన్న పులివెందుల వైయస్సార్ టీచర్స్ అసోసియేషన్ రీజినల్ కార్యాలయంలో సీకే వెంకటనాథరెడ్డి ఆధ్వ ర్యంలో ఏర్పాటు చేసిన అభినందన సభలో మండల విద్యాశాఖ అధికా రులు, హెడ్మాస్టర్లు ఉపాధ్యాయులు పాల్గొని టెన్త్ టాపర్ జోషిక ను దుశ్శాలువతో ఘనంగా సత్కరించి జ్ఞాపికను అందించారు. అనంతరం పలువురు ఉపాధ్యాయులు ప్రతిభావంతురాలైన విద్యార్థిని ఉన్నతవిద్య కోసం 15వేల రూపాయలు ఆర్థికసహాయం అందించారు. ఈ సంద ర్భంగా జోషిక మాట్లాడుతూ, తాను సుంకేసుల గ్రామానికి చెందిన పల్లేటి హరినాథరెడ్డి, హేమలత దంపతులకు నిరుపేద కుటుంబంలో జన్మించానని, తల్లిదండ్రుల ప్రోత్సాహం, రావుల కొలను హైస్కూల్ హెడ్మాస్టర్ అంకన్న నిరంతర పర్యవేక్షణ, పాఠశాల ఉపాధ్యా యుల అవిరళ కృషి, తన కఠోరశ్రమ వలన తాను ఈరోజు 595 మార్కులు సాధించి, టాపర్‌గా



నిలిచానని, ట్రిపుల్ ఐటీ నూజివీడులో ఇంజనీ రింగ్ పూర్తిచేసి, సివిల్స్ రాసి కలెక్టరుగా, జిల్లాఉన్నతాధికారిగా పని చేసి, ప్రజాసేవ చేయాలననేది తన ఆశయమని, తనవిజయానికి అన్ని విధాలా సహకరించిన తల్లిదం డ్రులు, ఉపాధ్యాయులు, సహచరుల తోడ్పాటును తనజీవితంలో ఎప్పటికీ మరువలేనని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పులివెందుల మండల విద్యాశాఖాధికారులు చంద్ర శేఖర రావు, రామానాయుడు, లింగాల మండల విద్యాశాఖాధికారులు శ్రీనివాసులురెడ్డి, రామ కృష్ణయ్య, తొండూరు సీనియర్ ఉపాధ్యాయులు కృష్ణారెడ్డి, వైయస్సార్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ సికే వెంకటనాథరెడ్డి, ఉపాధ్యాయుడు ఈశ్వరరెడ్డి పులివెందులశాఖ గౌరవాధ్యక్షులు వెంకటరెడ్డి, గోపాల్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు ప్రభాకర్ రెడ్డి, సురేష్‌రెడ్డి, రఘునాథరెడ్డి, పవన్, ఓబుల్ రెడ్డి, జగన్, కరుణాకర్ రెడ్డి, మదార్, ఈశ్వరయ్య, సతీష్, సుదర్శన్ వివిధ మండలాల అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.

# శివరామ నంద సరస్వతి స్వామితో భేటీ అయిన విశ్వనాథరెడ్డి



పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ : పోరుమామిళ్ల పట్టణంలోని శ్రీశ్రీశ్రీ శివరామనంద సరస్వతి స్వామి గృహంలో శుక్రవారం బద్వేల్ నియోజకవర్గ వైఎస్ఆర్సిపి అదనపు సమన్వయకర్త నల్లేరు విశ్వనాథరెడ్డి ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి ఆశీస్సులు తీసుకున్నారు. అనంతరం ఇరువురు పలు అంశాలపై చర్చించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో నియోజకవర్గ వైయస్సార్సీపి ముఖ్య నేతలు పాల్గొన్నారు.

# జీవితంలో ప్రతి ఫేరేవెల్ ఒక కొత్త ప్రారంభానికి నాంది




ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: జీవితంలో ప్రతి ఫేరేవెల్ ఒక కొత్త ప్రారంభానికి నాంది అని కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య బి. జయరామి రెడ్డి తెలిపారు. శుక్రవారం స్థానిక వైఎస్సార్ ఇంజనీరింగ్ కళాశాలలో మెకానికల్ ఇంజినీరింగ్ డిపార్ట్మెంట్, కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య బి. జయరామి రెడ్డి, ఆచార్య జి. జయచంద్ర రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా ఫెరేవెల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య బి. జయరామిరెడ్డి మాట్లాడుతూ జీవితం లో ప్రతి ఫెరేవెల్ ఒక కొత్త ప్రారంభానికి నాంది అని తెలిపారు. భవిష్యత్తును మంచిగా మలుచుకోవాలని సూచించారు య బీటిక్ తరువాత విద్యార్థులకు ఉన్న అవకాశాలను వివరించారు. కళాశాల డీన్ డాక్టర్ కె.వి. రమణయ్య మాట్లాడుతూ ప్రస్తుతం ప్రపంచం టెక్నాలజీ వెనుక పరిగెడుతోందని, కావున ప్రతి ఒక్కరూ టెక్నాలజీని అందిపుచ్చుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. ఇతరులకు కోలువులు ఇచ్చే స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. అనంతరం మెకానికల్ హెచ్.ఓ.డి. ఆచార్య జి. జయచంద్రరెడ్డి మాట్లాడుతూ ఇప్పటి వరకు మీ జీవితం తల్లితండ్రుల మీద ఆధారపడి కొనసా గిందని, ఇక మీదట అలా కాకుండా అభివృద్ధి వైపు పయనించి మంచి ఉద్యోగాలు లేదా ఏదైనా ఇతర రంగాలలో నిలదొక్కుకోవాలని అంతే కాక ఇతరులకు స్ఫూర్తిదాయకంగా నిలవాలని తెలిపారు. కళాశాలకు, అధ్యాపకులకు మరియు మీ తల్లితండ్రులకు మంచి పేరు గౌరవం తీసుకురావాలని అలాగే ఎంతోకొంత సమాజాసేవకు మీరు ఉపయోగ పడాలని అన్నారు. అలాగే ఈ నాలుగు సంవత్సరాలలో మీకు వచ్చిన అవకాశాలు మీరు ఎదుర్కొన్న సవాళ్ళు నేటి సమాజంలో వివిధ రంగాలలో ఒక్కొక్కరి ఆలోచన విధానం ఒక్కో మాదిరిగా ఉంటుందని సమన్వయ పరచుకొని మంచి స్థాయికి ఎదగాలని అన్నారు. పైనలి యర్ విద్యార్థులు మాట్లాడుతూ తాము వైఎస్సార్ ఇంజనీరింగ్ కళా శాలలో బి.టెక్ పూర్తి చేసుకున్నామని ప్రతి ఒక్కరం స్వయంగా ఆలోచించి అభివృద్ధి చెందడంతో పాటు తాము చదువుకున్న ఈ ఇంజనీరింగ్ కళాశాలకు మంచి పేరు తెస్తామని వివరించారు. తమ ఎదుగుదలకు తమ విజ్ఞానానికి మంచి పునాది వేసిన అధ్యాపకులకు ఈ సంధర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం సీనియర్లు, జూని యర్లు మంచి పాటలతో, నృత్యాలతో ఈ ఫెరేవెల్ పార్టీని అదర గొట్టారు. ఈ కార్యక్రమానికి కళాశాల ఆచార్య డాక్టర్ సి. నాగరాజు, యం. యం. టి. కోఆర్డినేటర్ యన్. హరినాథ రెడ్డి, అధ్యాపకులు మరియు బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

# కలసపాడు మండలం నకు ఆధార్ సెంటర్‌ను వెంటనే ఏర్పాటు చేయాలి - సిపిఐ




**కలసపాడు మేజర్‌న్యూస్ :** కలసపాడు మండలానికి వెంటనే ఆధార్ సెంటర్లను ఏర్పాటు చేయాలని సిపిఐ మండల కార్యదర్శి గుడిమె సునీల్ కుమార్ డిమాండ్. చేశారు మండలంలో ఒక్క ఆధార్ సెంటర్ లేక తీవ్ర ఆందోళనకు ప్రజలు గురవుతున్నారని మండల ప్రజలు పోరుమామిళ్ల పట్టణానికి పోవల్సి వస్తుందని వారు అన్నారు. మండలంలో ఆధార్ సెంటర్లు ఏర్పాటు చేయకపోవడం వలన ప్రజలు ఆందోళన చెందుతు . కలసపాడు మండలంలో ఆధార్ సెంటర్లు లేక పోరుమామిళ్ల పట్టణమునకు దాదాపు 11 కిలోమీటర్లు. వెళ్లి పడిగాపులు కాస్తున్నారు చిన్నపిల్లలను ఎత్తుకొని ఆధార సెంటర్ల వద్ద ఇబ్బందులకు గురవుతున్నామని. కలసపాడు మండలంలో ఆధార్ సెంటర్ ఏర్పాటు చేయాలని వారి ఆవేదనను వ్యక్తం చేయడం జరిగినది. అధికారులు నిర్లక్ష్యం వలన ఆధార్ సెంటర్లను ఏర్పాటు చేయకపోవడం వలన ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని. వెంటనే జిల్లా అధికారులు స్పందించి కలసపాడు మండలెం టౌన్ నందు వెంటనే ఆధార సెంటర్లను ఏర్పాటు చేయాలని కలసపాడు మండల ప్రజలు మా దృష్టికి తీసుకురావడం. జరిగినది ఇప్పటికైనా అధికారులు వెంటనే స్పందించి కలసపాడు మండలం నకు ఆధార్ సెంటర్లను ఏర్పాటు చేసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాల్సిన బాధ్యత అధికారుల పైన ఉందని. సిపిఐ మండల కార్యదర్శి గుడిమే సునీల్ కుమార్ డిమాండ్ చేశారు

# మైదుకూరులో శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధన మహోత్సవాలు



**మైదుకూరు, మేజర్‌న్యూస్:** మైదుకూరులో శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధన మహోత్సవాలను పురస్కరించుకొని మైదుకూరు మున్సిపాలిటీ పరిధిలో సర్వాయిపల్లి రోడ్డు వద్ద 40వ జాతీయ రహదారి ప్రక్కన నూతనంగా నిర్మిస్తున్న లక్ష్మీ ఎలైట్ పార్క్ ప్రాంగణంలో మైదుకూరు బిజెపి కన్వీనర్, లక్ష్మీ ఎలైట్ పార్క్ ప్రొప్రైటర్ మాచనూరు సుబ్బరాయుడు ఆధ్వ ర్యంలో మాత గోవింద మాంబ సమేత శ్రీమద్విరాట్ వీరబ్రహ్మేంద్రస్వాముల వారి పంచా మృతాభిషేక సహిత మహా మండలార్చన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఈశ్వరి దేవి మఠం పీఠాధిపతి వీర శివకుమార్ స్వామి, ఆచలానంద ఆశ్రమ పీఠాధిపతి విరజానంద స్వామి, తెలంగాణ సిద్దిపేట వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి పీఠాధిపతి వీరధర్మజస్వామి, బనగానిపల్లి పీఠాధిపతి శ్రీనివాస ఆచార్య స్వాములవారు హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్రీ మహా గణపతి పూజ, పుణ్యాహవాచనం, మహా మండలార్చన అధిదేవత ఆవాహనము, పంచామృతాభిషేకము అష్టోత్తర శతనామావళి, నైవేద్యము, మంత్ర పుష్పము, నీరాజము, తీర్థ ప్రసాద వితరణ, పూజ్య స్వామిజిలచే అనుగ్రహ భాషణము అనంతరము భజన కార్యక్రమము నిర్వహించారు. వీరబ్రహ్మేంద్ర స్వామి మాలధారణ చేసిన స్వాములు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. మాల ధారణ చేసిన స్వాములకు, భక్తులకు ఎలైట్ పార్క్ ప్రొప్రైటర్ మాచనూరు సుబ్బరాయుడు అన్నప్రసాద వినియోగం నిర్వహించారు.

# ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన వైకాపా జిల్లా ఉపాధ్యక్షుడు శశికాంత్ రెడ్డి



పులివెందుల, మేజర్‌న్యూస్ : పులివెందుల కడప ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డిని అంచనాల కమిటీ సభ్యునిగా నియమిస్తూ పార్లమెంటు స్పీకర్ ఓం బిర్లా ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో కడప జిల్లా వైకాపా ఉపాధ్యక్షుడు డి. శశికాంత్ రెడ్డి శుక్రవారం ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి నివాసానికి వెళ్లి దుశ్శాలవాతో సత్కరించి పుష్పగుచ్చం అంద జేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2025-26 సంవత్సరానికి 30 మంది సభ్యులతో కమిటీ ఏర్పాటు చేశారన్నా రు. వారిలో ఎంపీ అవినాష్ రెడ్డికి చోటుదక్కడం ఎంతో అభినందనీయమన్నారు. ప్రభుత్వం ఖర్చు చేసే వ్యయాలను పరిశీలించడానికి కమిటీ సభ్యులుగా వైఎస్ అవినాష్ రెడ్డిని ఎన్నుకోవడం గర్వకారణం అన్నారు. ఎంపీ అవినాష్ రెడ్డి ఇలాంటి పదవులు మరెన్నో అధిరోహించాలని ఆయన ఆకాంక్షించారు.

# ముమ్మెల మునిబాబుకు డాక్టరేట్




**వేంపల్లె, మేజర్‌న్యూస్:** ట్రిపుల్ ఐటిలో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న ముమ్మెల ముని బాబు జేఎన్టీ యూ అనంతపూర్‌లో వీడియో ట్రాన్స్మిషన్ స్కీమ్స్ టు ఇంప్రూవ్ క్వాలిటీ ఆఫ్ సర్వీస్ ఇన్ వైర్ లెస్ నెట్వర్క్ నందు జేఎన్టీయూ అనంతపూర్ యూనివర్సిటీ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగంలో పని చేస్తున్న ప్రొఫెసర్ పాకనాటి చెన్నా రెడ్డి, కర్నూలు జి. పుల్లా రెడ్డి ఇంజనీరింగ్ కాలేజీ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగంలో ప్రొఫెసర్‌గా పని చేస్తున్న రాచపూడి ప్రవీణ్ శ్యామ్ గారి సంయుక్త ఆధ్వర్యం లో పి. హెచ్. డి. పూర్తి చేశారు. ఈ సందర్భంగా ట్రిపుల్ ఐటి లోని డైరెక్టర్, సిబ్బంది మరియు విద్యా ర్థిని విద్యార్థులు ముమ్మెల ముని బాబుకి డాక్టరేట్ వచ్చిన సందర్భంగా హర్షం వ్యక్తం చేశారు.

# కిశోరి వికాసం బాలికల బంగారు భవిష్యత్తుకు పునాది

**ఐసిడిఎస్ సూపర్వైజర్ వరలక్ష్మి – మహిళా సంరక్షణ కార్యదర్శి శ్వేత**




**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** వేసవి సెలవులను సద్వినియోగం చేసుకునేలా కిశోర బాలికలకు వివిధ అంశాలపై అవగాహన కల్పించేలా కిశోరి వికాసం పేరుతో ప్రత్యేక కార్యక్రమాలకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. దీనిలో భాగంగా దువ్వూరు లో ఐసిడిఎస్ సూపర్వైజర్ వరలక్ష్మి ఆధ్వర్యంలో శుక్రవారం కిషోర్ వికాసం కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సామాజిక అంశాలపై అవగాహనతోపాటు విద్య, వైద్యం, నైపుణ్యం, క్రీడలు, చట్టాలపై అవగాహన కార్యక్రమాలతో పాటు వారిలో ఆత్మస్థైర్యం పెంపొందించడమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా మొదటి రోజు కిశోర బాలికల పరిచయ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. అలాగే ఈ నెల 6వ తేదీన రుతుక్రమ పరిశుభ్రత, లైంగిక విద్య,9న బాల్య వివాహాల పునరుత్పత్తి ఆరోగ్యం- ప్రభావాలు,13న పిల్లల హక్కులు, లైంగిక వేధింపుల నుంచి రక్షణ, ఫోక్సో చట్టం,16న కౌమార దశలో రక్తహీనత,20 న లింగ అసమానత, ఆడపిల్లల పట్ల వివక్ష,23న విద్య కెరీర్ పై సూచనలు, నైపుణ్య ప్రాముఖ్య త, 27న సైబర్ రక్షణ, ఆన్లైన్ భద్రత సమస్యలు,30న ఆర్థిక అంశాల నిర్వహణ, జూన్ 3న బాలికల నాయకత్వ లక్షణాలు, సాధికారత, 6న క్రీడలు, యోగా,వ్యాయామం,10న బాల్య వివాహాల సమస్యలు- నిర్మూలన వంటి అంశాలపై అవగాహన కల్పిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మహిళా సంరక్షణ కార్యదర్శి శ్వేత, ఏఎన్ఎం ప్రేమకుమారి, అంగన్వాడి,ఆశా కార్యకర్తలు, కిషోరి బాలికలు పాల్గొన్నారు.

# వేంపల్లె మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలి

**విద్యా బోధన సరిగా లేక పోవడంతోనే ఉత్తీర్ణత తగ్గింది**

**మండల సమావేశంలో సభ్యులు తీర్మానం**






**వేంపల్లె, మేజర్‌న్యూస్:** వేంపల్లె మండల వ్యాప్తంగా ఆయా గ్రామాల్లో పంటలు పండక రైతులు, ప్రజలు అల్లాడుతున్నారని కాబట్టి వేంపల్లె మండలాన్ని కరువు మండలంగా ప్రకటించేందుకు రాష్ట్ర ప్రభుత్వానికి తీర్మానం పంపించాలని ఎంపిటిసి సభ్యులు తరుపున జడ్పీటీసీ రవికుమార్ రెడ్డి అధికారులను కోరారు. శుక్రవారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయం సమీపంలో ఉన్న వైఎస్ఆర్ సభా భవనంలో ఎంపిపి లక్ష్మి గాయత్రీ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ రవికుమార్ రెడ్డి వేంపల్లె మండలాన్ని కరువు మండలంగా ప్రకటించేందుకు తీర్మానం ప్రవేశ పెట్టారు. దీంతో ఎంపిటిసి సభ్యులు అందరూ అ తీర్మానాన్ని మద్దతు ఇవ్వడం జరిగింది. సమీక్ష సమావేశానికి కొందరు అధికారులు దుమ్మా కొట్టడంతో జడ్పీటీసీతో పాటు ఎంపిటిసి సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు మండల సమావేశం నిర్వహిస్తే అలాంటి సభకు అధికారులు గైహాజరు కావడం మంచిది కాదని ఎంపిటిసిలు కటిక చంద్ర శేఖర్, రహంతుల్లా ఖాన్, మొబినా, భారతి, కోండయ్యలు పేర్కొన్నారు. వేసవిలో తాగునీటి ఎద్దడి నివారణకు అధికారులు చర్యలు తీసుకోవాలని ఎంపిపి లక్ష్మి గాయత్రీ అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య లేక పోవడం వలన వేంపల్లె మండలంలోని కత్తులూరు, మిట్టపల్లి, తూపల్లె, ముసల్ రెడ్డి గారి పల్లెలో ఉన్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలను మూసి వేయడం జరుగుతుందని కాబట్టి ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు ప్రజల్లో చైతన్యం తీసుకొని వచ్చి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించాలని ఎంఇఓ స్టాలిన్ కోరారు. ఈ ఎడాదిలో విద్యార్థులు పాఠశాలలో చేరక పోతే మూసి వేస్తారని చెప్పారు. పదవ తరగతి ఫలితాలలో ఉత్తీర్ణత శాతం తగ్గడం చాలా బాధగా ఉందని జడ్పీటీసీ రవికుమార్ రెడ్డి చెప్పారు. రూ. 15 కోట్లు ఖర్చు చేసి ప్రభుత్వ పాఠశాలలను నిర్మిస్తే ఇలాంటి ఫలితాలు పదోతరగతిలో రావడం చూస్తే సిగ్గుగా ఉందని జడ్పీటీసీ విద్యా శాఖ అధికారులపై మండిపడ్డారు. ప్రణాళికా బద్ధంగా ఉపాధ్యాయులు చదువును విద్యార్థులకు చెప్పక పోవడంతోనే ఉత్తీర్ణత శాతం తగ్గిందని చెప్పారు. గతంలో ఎన్నడూ ఇలాంటి ఫలితాలు రాలేదని చెప్పారు. సగం మంది విద్యార్థులు ఫెయిల్ కావడం జరిగిందని తెలిపారు. విద్యాశాఖ అధికారులు కూడ మానిటరింగ్ చేస్తూ ఉండాలని సూచించారు. ఫెయిల్ అయిన విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ తరగతులు పెట్టి సప్లమెంటరీలో ఉత్తీర్ణత శాతం పెంచేందుకు ఉపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులు కృషి చేయాలని జడ్పీటీసీ కోరారు. జడ్పీ సమావేశంలో కూడ పదోతరగతి ఫలితాలపై డిఇఓ దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుందని చెప్పారు. ప్రయివేటు పాఠశాలల్లో ఉత్తీర్ణత శాతం పెరగడంతో పాటు అత్యధిక మార్కులు విద్యార్థులు సాధించారని కాని ప్రభుత్వ పాఠశాలల్లో ఎందుకు శాతం పెరగలేదని విద్యా శాఖ అధికారులను జడ్పీటీసీ ప్రశ్నించారు. మండలంలోని రామిరెడ్డిపల్లి ప్రభుత్వ పాఠశాలల్లో మంచి ఫలితాలు రావడం సంతోషంగా ఉందన్నారు. ఇలాంటి రిజల్ట్స్ ను చూస్తే వేంపల్లెకే దరిద్రంగా ఉందని చెప్పారు. ఎంఇఓలు కూడ బాధ్యతగా పని చేయాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలోని ఆవరణాల్లో అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నాయని కాబట్టి వాటిపై పోలీసులు ప్రత్యేక దృష్టి పెట్టాలని ఎంఇఓ స్టాలిన్ కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో 60 మంది పైగా విద్యార్థులు ఉంటే అలాంటి పాఠశాలలను మోడల్ పాఠశాలలుగా ప్రభుత్వం మారుస్తున్ననట్లు చెప్పారు. జడ్పీ పాఠశాలకు చెందిన ఆట స్థలంకు చెందిన ప్రహరీ గోడను కూల్చి వేయడం జరిగిందని కాబట్టి విద్యా శాఖ నిధులతో ప్రహరీ గోడను నిర్మించేందుకు అధికారులు చర్యలు తీసుకొవాలని ఎంపిటిసి మణి గోపాల్ రెడ్డి, పద్మా రాజ్ కుమార్ లు కోరారు. మండలానికి 260 ఫారం ఫండ్ లు మంజూరు అయ్యాయని ఉపాధి ఎపిఓ పార్వతి సభ దృష్టికి తెచ్చారు. ఉద్యాన పంటలు సాగు చేసేందుకు రైతులు ముందుకు వస్తే అయా పథకాల ద్వారా పండ్ల మొక్కలను ఇవ్వడం జరుగుతుందని హార్టీకల్చర్ ఎఓ రెడ్డయ్య చెప్పారు. ఈదురు గాలులతో 40 ఎకరాల్లో అరటి పంట దెబ్బతిన్నట్లు ప్రాథమికంగా అంచనా వేసినట్లు చెప్పారు. వెదురు సాగుకు ప్రభుత్వం ప్రోత్సహం ఇస్తున్నట్లు చెప్పారు. వేంపల్లెలో గంజాయి వలన యవత చెడు అలవాట్లుకు గురి అవుతున్నారని గంజాయిని అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని ఎంపిటిసిలు భారతి, మణి గోపాల్ రెడ్డిలు కోరారు. వేంపల్లెలో పంచాయతీ చాలా అధ్వానంగా ఉండడంతో ప్రజలు అవస్థలు పడుతున్నారని వాటిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఎంపిటిసిలు కోరారు. పంచాయతీలో పారిశుధ్యం పట్ల ప్రత్యేక దృష్టి పెట్టి రూపు రేఖలను మార్చేందుకు ప్రయత్నం చేస్తానని కొద్దిగా సమయం ఇవ్వాలని పంచాయతీ కార్యదర్శి రామసుబ్బారెడ్డి చెప్పారు. ఇంటి నిర్మాణాలు చేపట్టేందుకు గడువు పెంచారని కాబట్టి ఇంటి నిర్మాణాలు చేపట్టిని లబ్ధిదారులు ఇళ్లను నిర్మించుకోవాలని హౌసింగ్ ఎఇ యోగిశ్వరబాబు కోరారు. ఎస్సీ, బిసి లబ్ధిదారులకు అదనంగా రూ 50 వేలు, ఎస్టీలకు రూ 75 వేలు గృహాలు నిర్మించుకొనే లబ్ధిదారులకు ప్రభుత్వం ఆర్థిక సహాయం చేస్తుందని చెప్పారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉన్న ఎక్స్ రే ప్లాంట్ ను రోగులకు అందుబాటులోకి తీసుకొని రావాలని ఎంపిటిసిలు అధికారులను కోరారు. ఎన్ సిడి సర్వే ద్వారా ప్రజలకు ఉన్న రోగాలను గుర్తిస్తున్నట్లు వైద్య సిబ్బంది తెలిపారు. మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వడం వలన ప్రమాదాలు తరుచుగా జరుగుతున్నట్లు సిఐ నర్సింహులు చెప్పారు. తల్లిదండ్రులు మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వకుండా ఉండేందుకు ప్రజాప్రతినిధులు కూడ వారికి అవగాహన కల్పించాలని చెప్పారు. మండలంలోని ఆయా గ్రామాల్లో అంసంఘిక కార్యక్రమాలు జరగకుండా చర్యలు తీసుకొంటున్నట్లు చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల ఆవరణాల్లో కూడ ప్రజాప్రతినిధులు, అధికారులు తెచ్చిన విషయాలపై నిఘా పెట్టి పోలీసులతో గస్తీ ఏర్పాటు చేస్తానని చెప్పారు. ట్రాఫిక్ పై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు చెప్పారు. ప్రమాదాలపై, అసాంఘిక కార్యకలాపాలపై ప్రజలకు పోలీసు శాఖ తరుపున అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. పోలీసులకు ప్రజాప్రతినిధులు, ప్రజలు కూడ సహకరించాలని కోరారు. సమీక్ష సమావేశంకు చెందిన నోటీసును మండల స్థాయి అధికారులకు, ప్రజాప్రతినిధులకు తప్పకుండా చేరవేసే బాధ్యత ఎంపిడిఓ తీసుకోవాలని జడ్పీటీసీ కోరారు. నోటీసులు ఇవ్వలేదని వస్తున్న పిర్యాదులను ఇంకా నుండి రాకుండా చూసుకోవాల్సిన బాధ్యత ఎంపిడిఓ సిబ్బందిపై ఉందని చెప్పారు. ఈ సమావేశంలో ఎంపిడిఓ కుళాయమ్మ, వ్యవసాయ అధికారి రాజేంద్రప్రసాద్, ఐసిడిఎస్ సిడిపిఓ సునీత, మండల పరిషత్ ఉపాధ్యక్షులు రవణమ్మ, మొబినా, ఎంపిటిసిలు చంద్ర ఓబుల్ రెడ్డి, ప్రదీప్ కుమార్ రెడ్డి, హబిబుల్లా, సర్పంచ్ లు మధు ప్రభాకర్ రెడ్డి, బైపిరెడ్డితో పాటు ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు, సచివాలయ సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు.

# మదర్ థెరెసా ఫౌండేషన్ సేవలు అభినందనీయం

## బద్వేల్ ఎమ్మెల్యే డాక్టర్ సుధ



పోరుమామిళ్ల మేజర్ న్యూస్ మదర్ థెరెసా ఫౌండేషన్ ఆధ్వర్యంలో రంగసముద్రం సర్పంచ్ చిత్తా రవి ప్రకాష్ రెడ్డి ఏర్పాటు చేసిన బ్రయాన్స్ వృద్ధాశ్రమాన్ని బద్వేల్ శాసనసభ్యురాలు డాక్టర్ దాసరి సుధమ్మ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం సర్పంచ్ చిత్తా రవి ప్రకాష్ రెడ్డి తన 56వ జన్మదినోత్సవాన్ని అభిమా నుల మధ్య కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన 56వ జన్మదినాన్ని పునస్క రించుకొని తమ చివరి అంతిమ దశను సంతోషంగా ఆహ్లాదకరంగా ఉండేందుకు కొంత మంది వృద్ధులకు ఆశ్రయం కల్పించి, వారు చివరి మజిలీలో ఆనందం గా గడుపుటకు బ్రయాన్స్ వృద్ధాశ్రమాన్ని ప్రారంభిస్తున్నామని తెలిపారు. దీని కొరకు తమకు సహకరిస్తున్నటు వంటి దాతలను అమ్మ శ్రేయోభిలాషులను గుర్తు చేసుకుంటున్నట్లు వారికి అష్టైశ్వర్యాలు కలగజేయాలని దేవుని ప్రార్థిస్తున్నట్లు తెలియజేశారు. ఈ సందర్భంగా శాసనసభ్యురాలు మాట్లాడుతూ తమ కుటుంబం రాజకీయంలోకి రాకముందు నుంచి మదర్ థెరెసా ఫౌండేషన్‌తో అవినావా సంబంధం ఉందని వీరి సేవలు నేను ప్రత్యక్షంగా చూస్తున్నానని, వైద్య సేవలు అనాథ సేవలు వంటి ఎన్నో సమాజసేవ కార్యక్రమాలు విజయవంతం గా నిర్వహిస్తున్నారని, వీటి కొరకు సహకరిస్తున్న ప్రతి ఒక్క దాతకు దేవుడు చేదోడు వాదోడుగా ఉండాలని మనస్ఫూర్తిగా ప్రార్థిస్తున్నానని తెలియజేశారు. మదర్ థెరెసా ఫౌండేషన్ నిర్వాహ కులు చిత్తా ఆరోగ్య రాణి, చిత్తా గిరి ప్రణీత్ రెడ్డి, చిత్తా అమితారెడ్డి, చిత్తా ప్రజ్వలారెడ్డి లను అభినందిస్తూ వృద్ధాశ్రమాన్ని ఏర్పాటు చేయడమే కాకుండా అత్యంత ప్రేమ ఆప్యాయతలతో ఈ ఆశ్రమాన్ని నిర్వహిస్తారు అన్న నమ్మకం తమకు ఉంది అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ మాజీ సలహాదారుడు పోతిరెడ్డి నాగార్జున రెడ్డి, ప్రముఖ వైద్యులు డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, మాజీ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ కల్లూరి రమణా రెడ్డి, జడ్పిటిసి ముత్యాల ప్రసాద్, సర్పంచులు రఘునాథరెడ్డి కల్లూరి రమణారెడ్డి, ఆదిపోయిన మాల కొండయ్య, హ్యూమన్ రైట్స్ గంగన్న, చాపాటి నారాయణరెడ్డి, పాలకొలను రామ సుబ్బారెడ్డి, చాపాటి సాయి నారాయణ రెడ్డి పాల్గొన్నారు.

# ఏపీ మోడల్ స్కూల్‌కు విద్యార్థులు ఎంపిక





గోపవరం మేజర్ న్యూస్ గోప వరం మండలం ప్రాథమిక పాఠశాల శీలం వారి పల్లి లో చదువుతున్న శీలి దీక్ష , శీలి యశ్వంత్ అనే విద్యార్థులు గత నెలలో ఏపీ మోడల్ స్కూల్ ఆరవ తరగతి ప్రవేశం కొరకు జరిగిన ప్రవేశ పరీక్షలో నరసాపురం మోడల్ స్కూల్ కు ఎంపిక కావడం జరిగిందని పాఠ శాల ఉపాధ్యాయుడు మానుగుంట రవిశం కర్ తెలిపారు. ఉపాధ్యాయుడు రవిశంకర్ మాట్లాడుతూ గత సంవత్సరం నర్సాపురం మోడల్ స్కూల్ కు ఐదు మంది విద్యార్థులు ఎంపికయ్యారని, ఈ సంవత్సరం ఇద్దరు విద్యార్థులు ఎంపిక కావడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు .రాబోయే రోజులలో మోడల్ స్కూల్, గురుకులం, నవోదయ ప్రవేశ పరీక్ష లకు విద్యార్థులను తర్ఫీదు చేసి ఎంపిక అయ్యేం దుకు కృషి చేస్తానని తెలిపారు. పాఠశాల నుండి ఇద్దరు విద్యార్థులు మోడల్ స్కూల్ కు ఎంపిక కావడం పట్ల పాఠశాల యాజమాన్యం ,విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.



# అగస్త్యేశ్వరాలయంలో సామూహిక ఉపనయనాలు

ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: స్థానిక అగస్త్యేశ్వర ఆలయంలో శుక్రవారం కడప జిల్లా అర్చక సంఘ ఆధ్వర్యంలో సామూహిక ఉపనయనాలు నిర్వహించారు. ఆది శంకరా చార్యుల వారి జయంతి మహోత్సవం సందర్భంగా అత్యంత వైభవోపేతంగా కన్నుల పండగగా బ్రాహ్మణ బ్రహ్మచారి వటువులకు ఉచిత ఉపనయన సంస్కారాలు, ఈ ఉపనయన సంస్కారంలో పలు జిల్లాల నుండి 27 మంది వటువులు పాల్గొన్నారు.

# అకాల వర్షాల వల్ల రైతులు అప్రమత్తంగా ఉండాలి : ఏఈఓ ఓబయ్య

గోపవరం మేజర్ న్యూస్ గోపవరం మండలం రాచేయపేట గ్రామ పంచాయతీ నందు వ్యవసాయ విస్తరణ అధికారి ఓబయ్య విస్తృతంగా పర్యటించారు, అయితే అదృష్ట్యావశత్తు ఈ వర్షం వల్ల ఎక్కడ రైతులు నష్టపోలేదు, ఇంకా ఈ విదంగా వర్షాలు పడితే పెసర, వేరుశనగ పంటలు నష్టపోయే అవకాశాలు ఉన్నాయి, కాబట్టి కాయ్యల్లో నిల్వ ఉన్న నీళ్లు బయటికి వదలాలి, అలాగే వేరుశనగ వేసిన రైతులు ఈ సమయం లో తగు జాగ్రత్తలు తీసుకోకపోతే కొంచం ఇబ్బందులు ఎదుర్కొంటారు అని వ్యవసాయ విస్తరణ అధికారి ఓబయ్య తెలియజేసారు, ఈ కార్యక్రమం లో ఎఫ్పిఓ సీసీ సుదర్శన్, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.



# ఉపాధ్యాయ లోకానికి దార్శనికుడు దాచూరి

## -యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మీ రాజా



కడప ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ దాచూరి రామిరెడ్డి వర్ధంతిని పురస్కరించు కొని ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ యుటిఎఫ్ కార్యాలయము నందు శుక్రవారం ఉదయం దాచూరి రామిరెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్య దర్శి బి లక్ష్మీరాజా జిల్లా ప్రధాన కార్యదర్శి పాలెం మహేష్ బాబు మాట్లాడుతూ యుటిఎఫ్ ను రాష్ట్రంలో బలమైన సంఘంగా రూపొందించడానికి ఆయన చేసిన కృషి ఎనలేనిదని కొనియాడారు. దాచూరి రామిరెడ్డి గారు రాష్ట్ర అధ్యక్షునిగా పనిచేసిన కాలంలో ఉపాధ్యాయులకు అనేక రాయితీ లను సాధించి పెట్టారని తెలిపారు. విద్యా రంగ వినాశకర విధానాలు అవలంబించి నప్పుడు ప్రభుత్వాలపై అనేక పోరాటాలు చేసిన ఉద్యమ నాయకుడు దాచూరి అని పేర్కొన్నారు. తన జీతాన్ని, జీవితాన్ని ఉపా ధ్యాయ ఉద్యమానికి అంకితం చేసిన త్యాగ శీలి అన్నారు.ఎమ్మెల్సీగా పనిచేసిన కాలంలో తన ఖర్చులకు పోను మిగిలిన సొమ్మును యుటియఫ్ సంఘానికి ప్రజా సంఘాలకు జమ చేశారన్నారు. ఉపాధ్యాయు లకు సంఘ నాయకులకు దాచూరి రామిరెడ్డి లాంటివారు దిక్సూచి అని తెలిపారు. నేటి ఉపాధ్యాయ లోకం ఆయన అడుగుజాడల్లో పయనించ డంతో పాటు బడుగు బలహీన వర్గాలకు ఆసరాగా నిలిచి ప్రభుత్వ విద్యా పరిరక్షణకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ట్రెజరర్ నరసింహారావు జిల్లా కార్యదర్శులు సివి రమణ, ఏజాస్ అహమ్మద్ ఆడిట్ కమిటీ కన్వీనర్ ప్రభాకర్ జిల్లా కార్యవర్గ సభ్యులు గోపీనాథ్,కేదార్నాథ్, ప్రకాష్ బాబు, దావుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# తల్లి బిడ్డ ఎక్స్ ప్రెస్‌లో పనిచేస్తున్న డ్రైవర్ల సమస్యలు పరిష్కరించాలి

## ఆప్కాస్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి వెంకటసుబ్బయ్య డిమాండ్ చేశారు



కడప ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ తల్లి, బిడ్డ ఎక్స్ ప్రెస్ లో పనిచేస్తున్న కెప్టెన్ (డ్రైవర్) ల సమస్యలను పరిష్కరించమని రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా కడప జిల్లా కలెక్టర్ ఆఫీస్ దగ్గర ధర్నా కార్యక్రమం నిర్వహించారు ఆప్కాస్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ తల్లి, బిడ్డ ఎక్స్ ప్రెస్ లో 500 వాహనాలలో దాదాపు 500 మంది కెప్టెన్ ( డ్రైవర్లు) గా పనిచేస్తున్నారు. వీరందరూ ప్రస్తుతం అరబిందో (ఎఇఎంఎస్) సంస్థ ద్వారా రాష్ట్ర ప్రభుత్వ వైద్య, ఆరోగ్య శాఖకు సేవలందిస్తున్నారు. అరబిందో యాజమాన్యం మాకు గత 7.సంఎలు గా నెలకు కేవలం రూ? 8800 వేతనాన్ని మాత్రమే యాజమాన్యం చెల్లిస్తున్నది. సిటిసి పేరిట యజమాని కట్టాల్సిన పిఎఫ్ వాటాను కూడా ఉద్యోగుల నుంచే మినహాయిస్తూ చట్టాన్ని ఉల్లంఘిస్తున్నది. ఆదివారం/ వీక్లీ ఆఫ్ లు, పండుగలు, చట్టప్రకారం అమలు చెయ్యాల్సి ఉండగా సెలవులు ఏవి కూడా వీరికి అమలు చెయ్యడం లేదు ఇంక్రి మెంట్లు లేవు. వీరు ఏజెన్సీ ద్వారా నియమించ బడినా ప్రధాన యజమాని వైద్య, ఆరోగ్యశాఖ/ రాష్ట్ర ప్రభుత్వమే అన్నవిషయం మీకు తెలియనిది కాదు. చట్టప్రకారం చెల్లించాల్సిన వేతనాలు, పిఎఫ్, ఇ.ఎస్.ఐ తదితర సౌకర్యాలు అమలు చేయించాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వ వైద్య, ఆరోగ్య శాఖదే. అరబిందో యాజమాన్యం మారుతున్న నేపథ్యంలో ఉద్యోగుల క్రింది సమస్యలను పరిష్కారం చేయాల్సింది ఇప్పుడు అధికారంలో ఉన్న కూటమే ప్రభుత్వమని వారన్నారు ఈ సమస్యలు పరిష్కారం కాకుంటే రాష్ట్ర వ్యాప్తంగా సమ్మెకు పోవడానికి కూడా సిద్ధమే అని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు

1. యాజమాన్యం చే ఔట్సోర్సింగ్ డ్రైవర్ల వేతనం అయిన రూ. 18,500/-లు చెల్లించాలి.
2. యజమాని వాటా పిఎఫ్ ను యాజమాన్యమే చెల్లించాలి. ఇ.ఎస్.ఐ చెల్లించాలి.
3. చట్టప్రకారం వీక్లీ ఆఫ్ లు , పండుగ మరియు జాతీయ శెలవులు అమలు చేయించాలి.
4. విధి నిర్వహణకు అవసరమైన సెల్ ఫోన్ ఇవ్వాలి. సెల్ ఫోన్ రి చార్జి చెల్లించాలి.
5. తల్లి బిడ్డ ఎక్స్ ప్రెస్ సేవలకు అదనంగా చేస్తున్న హై రిస్క్ ప్రెగ్నెంట్ ఉమెన్, సివియర్ ఎనీమిక్ ప్రెగ్నెంట్ ఉమెన్ సేవలకు అదనపు వేతనం చెల్లించాలి.
6. ప్రమాదాలు జరిగినప్పుడు, చనిపోయిన ఆరోగ్య బీమా, ఎక్స్ గ్రేషి యా, ఇన్సూరెన్స్ సౌకర్యాలు కల్పించాలి. గతంలో ఉన్న విధంగా కనీసం రూ. 7 లక్షల రూపాయలు ఎక్స్ గ్రేషి యా ను చనిపోయినప్పుడు చెల్లించాలి. దహన సంస్కారాలకు ఖర్చులు చెల్లించాలి.
7. 8 గంఎల పని విధానం అమలు చెయ్యాలి.
8. వాహనాల మరమత్తులు వెంటనే చేపట్టాలి. రిపేర్లకు అయ్యే సొమ్మును యాజమాన్యం ముందుగా చెల్లించాలి. అవసరమైన ఇంప్రెస్ క్యాషు డ్రైవర్ల వద్ద ఉంచాలి. ప్రమాదాలు జరిగినప్పుడు వాహన రిపేర్లను యాజమాన్యమే భరించాలి
9. వాహనాల సంఖ్యను బట్టి అదనపు, బఫర్ సిబ్బందిని నియమించాలి.
10. రాష్ట్ర వ్యాప్తంగా నున్న ఖాళీలను వెంటనే భర్తీ చెయ్యాలి. 15 జిల్లాల్లో ప్రస్తుతం 45 వాహనాలు రిపేర్లలలో ఉన్నాయి. వీటికి అవసరమైన రిపేర్లు వెంటనే చేయించి ప్రజలకు సేవలందించే చర్యలు చేపట్టాలి.
11. అందరినీ ఆప్కాస్ లో చేర్చాలి. వారు డిమాండ్ చేశారు అనంతరం కడప డిఆర్ఓ గారికి వినతి పత్రం అందజేశారు

ఈ కార్యక్రమంలో 102 జిల్లా అధ్యక్షుడు సోము మహేష్ జిల్లా ఉపాధ్యక్షులు చరణ్ సిఐటియు నగర అధ్యక్షులు పి చంద్ర రెడ్డి గారు 102 నాయకులు వంశీ దస్తగిరి ఓబుల్ రెడ్డి నాగేశ్వరరావు నరేష్ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యులు పి పవన్ 102 కార్మికులు పాల్గొన్నారు

# కుల గణనపై కేంద్ర మంత్రివర్గ నిర్ణయం రాహుల్ గాంధీ విజయం

## విజయజ్యోతి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు



కడప, సిటీ మేజర్ న్యూస్, శుక్రవారం: పదకొండు సంవత్సరాలుగా నిర్లక్ష్యం చేసిన కుల గణనపై ఎట్టకేలకు కేంద్ర మంత్రివర్గం నిర్ణయం తీసుకున్నందుకు హర్షణీయం. అయితే కేంద్రం తీసుకున్న ఈ నిర్ణయం భారత పార్లమెంటులో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీకి చెందుతుందని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు విజయ జ్యోతి ఒక ప్రకటనలో తెలిపారు. 2024, జూలై 30న పార్లమెంట్ సభలో రాహుల్ గాంధీ మాట్లాడుతూ, కేంద్ర మంత్రి “అనురాగ్ ఠాకూర్ నన్ను అవమానించారు. నాకు ఆయన క్షమాపణ అవసరం లేదు. మీరు నన్ను ఎంతగానైనా దూషించండి కానీ ఒక విషయం మాత్రం మర్చిపోకండి ఈ పార్లమెంట్లో కుల గణన బిల్లును ఖచ్చితంగా ఆమోదింపజేస్తాం,” అని స్పష్టంగా ప్రకటించారు. ఈ నేపథ్యంలో కేంద్ర మంత్రివర్గం కుల గణన నిర్ణయం తీసుకున్నా, ఎప్పుడు ప్రారంభమవుతుంది, ఎప్పుడు పూర్తవుతుంది అనే విషయమై స్పష్టత ఇవ్వకపోవడం ఆందోళన కలిగిస్తోంది. కాంగ్రెస్ ప్రభుత్వ తెలంగాణ లో కుల గణన పూర్తయింది. అది దేశానికి ఆదర్శంగా నిలుస్తోంది. ఈ గణన ద్వారా 50% రిజర్వేషన్ పరిమితి రద్దు మార్గం ఏర్పడుతుంది. రిజర్వేషన్ పరిమితి 67 నుండి 68% వరకు పెంచే అవకాశం ఉంటుంది. తమిళనాడులో ఇప్పటికే 68% రిజర్వేషన్లు అమలులో ఉన్నాయి. అంతేకాకుండా, ప్రైవేట్ రంగంలో ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలకు రిజర్వేషన్ కల్పించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం రాజ్యాంగ బద్ధంగా నిర్ణయం తీసుకున్నప్పటికీ, ఎన్డీఏ ప్రభుత్వం ఇప్పటివరకు దాన్ని అమలు చేయలేదు. కాంగ్రెస్ పార్టీ దాని తక్షణ అమలును డిమాండ్ చేస్తోంది.

# పిఎండిఎస్ విధానంలో భూమికి సారం




వేముల మేజర్ న్యూస్ వేముల మండలం వి.కొత్తపల్లి గ్రామపంచాయతీలో ఎన్ఎఫ్ఏ నరసింహారెడ్డి మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయ విధానంలో లక్ష్మీదేవి, రోజా అనే రైతు యొక్క ఎకరా చొప్పున ఇద్దరి పొలంలో పిఎండిఎస్ విధానంలో (నవధాన్యాలు) 30 రకాల విత్తనాలను 30 కేజీల చొప్పున పొలములో విత్తడం జరిగింది. ఇవి విత్తడం ద్వారా అన్ని రకాల మొక్కల వేర్ల నుండి భూమిలో ఉన్న సూక్ష్మజీవులకు ఆహారాన్ని అందిస్తాయి సూక్ష్మజీవులు ప్రధాన పంటకు కావలసిన పోషకాలను అందించి మంచి పంటలను అందిస్తాయని మంచి దిగుబడి పొందవచ్చని ఎరువు ఖర్చు తగ్గుతుందని ఈ విధానం ద్వారా భూమి మెత్తగా తయారై మంచి ఫలితాలను ఇస్తాదని ఖాళీగా ఉన్న భూములు ఈ పద్ధతిని పాటించాలని అన్నారు ఈ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్ భాస్కర్ రెడ్డి, మోడల్ మేకర్ శ్రీనివాసులు, యూనిట్ ఇంచార్జ్ వెంకటేష్, ఇంటర్నల్ కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్స్ రోజా,లక్ష్మీదేవి రైతుల పాల్గొన్నారు

# మట్టి కుండ సహజ చల్లదనం, ఆరోగ్యకరం

## ఫ్రిజ్ కంటే కుండ నీరు మేలంటున్న నిపుణులు

## మట్టి కుండల వాడకం వలన కార్మికులకు ప్రోత్సాహం




ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: ఆధునిక యుగంలో కూడా మట్టికుండలకు క్రేజ్ పెరుగుతోందే తప్ప తగ్గడం లేదు. రోజురోజుకూ కుండలకు ఆదరణ పెరుగుతూనే ఉంది. ఫ్రిజ్ నీళ్ల కంటే మట్టి కుండలోని నీళ్లు ఆరోగ్యానికి ఎంతో మేలని నిపుణులు పేర్కొంటు న్నారు. ఈ వేసవిలో మట్టి కుండలోని నీటిని తాగడానికి అటు గ్రామ ప్రజలు, ఇటు నగర ప్రజలు ఆసక్తి చూపుతారు. ఒకప్పుడు మట్టికుండలతో వంటకాలు చేసుకునే వారు. రుచితో పాటు ఆరోగ్యానికి ఎంతో మేలుగా ఉండేది. మట్టి కుండల్లో వండిన భోజనం తిన్న ఆనాటి తరం ఎలాంటి వ్యాధులు లేకుండా మందు లు వేసుకో కుండానే ఆరోగ్యంగా జీవించారు. కాల క్రమేనా మట్టి కుండల్లో వంట కాలు కనుమరుగయ్యాయి. అయితే కుండల్లోని నీటికి మాత్రం ఆదరణ మాత్రం తగ్గలేదు. రోజురోజుకూ ఆదరణ పెరుగుతూనే ఉంది. పర్యావరణ నిపుణులు, వైద్యులు మట్టికుండలోని నీటిని తాగడంతో పోషక విలువలు, ఆరోగ్యానికి మేలు జరుగుతుందని చేసిన విస్తృత ప్రచారానికి ప్రాముఖ్యత లభిస్తోంది.

**జీర్ణక్రియ పెరగడానికి దోహదం**

మట్టికుండలోని నీరు తాగడంతో జీర్ణక్రియ పెరుగుతుంది. ప్లాస్టిక్ బాటిల్లలో, ప్లాస్టిక్ క్యాన్లలో తాగే నీళ్లలో డిస్పినాల్ వంటి హానికర రసాయనాలు ఉంటాయి. ఇలాంటి నీరు తాగడం వల్ల ఆరోగ్యానికి హాని జరుగుతుంది. ప్లాస్టిక్ డబ్బాలో నీటిని నిలువ చేయడం కన్నా మట్టికుండలో నీరు నిలువ చేయడం ఎంతో మేలు జరుగుతుంది. మట్టికుండలో నీరు క్రమేనా తాగడంతో శరీరంలో టెస్టోస్టిరాన్ హార్మోన్ పెరగడానికి అవకాశముంటుంది. మట్టి కుండలోని నీరు సహజ పద్ధతిలో చల్లగా అయి జీవక్రియ మెరుగు కావడానికి దోహదం చేస్తుంది. మట్టికుండలు క్షార స్వభావాన్ని కలిగి ఉంటాయి. ఆల్కలైన్ మట్టి నీటి ఆమ్లత్వాన్ని కాపాడుతూ పీహెచ్ సమతుల్యతను అందిస్తుంది. ఈ నీటిని తాగడంతో నీటిలోని ఆమ్లత్వం సహాయంతో క్రమంగా గ్యాస్ట్రోనమిక్ నొప్పుల నుంచి ఉపసమనం కలుగుతుంది.

**అనేక ప్రయోజనాలు**

పట్టణంలో చాలా ప్రాంతాల్లో మట్టి కుండలను విక్రయిస్తున్నారు. ప్రత్యేక బంకమట్టిని తీసుకువచ్చి మట్టిని నానబెడ తారు. తరువాత ఆ మట్టిని కుమ్మరి చక్రంపై వేసి కావాల్సినటువంటి కుండల ఆకారాలను తయారు చేస్తారు. ఈ కుండలను ఎండ తగలకుండా రెండు మూడు రోజులు నీడలో ఉంచుతారు. అనంతరం కొద్ది సేపు ఎండకు పెట్టి ప్రత్యేక బట్టీలో వాటిని కాల్చుతారు. తర్వాత కుండలను బట్టి నుంచి తీసి, వాటిని విక్రయిస్తుంటారు.

**మట్టికుండ నీరు ఆరోగ్యానికి మేలు**

మట్టికుండలోని నీరు తాగడం ఆరోగ్యానికి ఎంతో మేలు కలుగుతుంది. గొంతు నొప్పి, జలుబు చేయకుండా ఉంటుంది. గొంతు నొప్పితో బాధపడుతున్న వారికి ఈ నీరు తాగడం ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. నీటిని తాగడంతో జీర్ణక్రియ కూడా పెరగడమే కాకుండా శరీరం వేడి కాకుండా ఉంటుంది. వడదెబ్బ నివారించడానికి కూడా ఈ నీరు ఎంతో దోహదపడుతుంది.

# రైల్వేస్టేషన్లో పట్టుబడ్డ అక్రమ మద్యం



యర్రగుంట్ల మేజర్ న్యూస్ అక్రమంగా మద్యం తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను శుక్రవారం జిఆర్పిఎఫ్ పోలీసులు అరెస్టు చేశారు. ఎటువంటి బిల్లులు లేకుండా రైలులో పాండిచ్చేరి నుంచి అక్రమంగా మద్యం తరలిస్తున్న ఇద్దరు వ్యక్తుల నుండి సుమారు 25 వేల రూపాయల విలువచేసే 65 మద్యం బాటలను స్వాధీన పరుచు కున్న యర్రగుంట్ల ఆర్పిఎఫ్ పోలీసులు మద్యం తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులు నంద్యాల జిల్లా వాసులుగా తెలిపారు. వారిపై కేసు నమోదు చేసినట్లు ఆర్పిఎఫ్ఎస్ఐ సునీల్ కుమార్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్పిఎఫ్ శ్రీనివాసులతో పాటు ఏఎస్ఐ సలాంఆర్పిఎఫ్ పోలీసులు, జిఆర్పిఎఫ్ పోలీసులు పాల్గొన్నారు.

# చంద్రబాబు పాలన ఎలా చేయాలో నేర్చుకోవాలి

## లింగాల మండల వైకాపా నాయకులు కూటమి ప్రభుత్వపై ధ్వజం



లింగాల మేజర్ న్యూస్ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు పార్లమెంట్ సభ్యులు అవినాష్ రెడ్డి గత నెలలో అకాల వర్షానికి ఈదురు గాలులకు దెబ్బతిన్న 670 మంది అరటి రైతుల కోసం ప్రకటించిన నష్టపరిహారానికి టీడీపీ నాయకులకు మతి భ్రమించి విషం చిమ్ముతున్నారు అని వైకాపా నాయకులు సారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, మండల కన్వీనర్ అంబకపల్లె బాబు రెడ్డి, జగన్మోహన్ రెడ్డి, సర్పంచ్ భాస్కర్ రెడ్డి, సర్పంచ్ నాగేంద్రారెడ్డి, శివారెడ్డి, మహేశ్వర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, సర్పంచ్ బాబా లు అన్నారు. శుక్రవారం వైఎస్ జగన్మోహన్ రెడ్డి క్యాంపు కార్యాలయం లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మతి భ్రమించి, దిక్కుతోచని బిటెక్ రవి ఏదో లిక్కర్ స్కామ్ మూడు వేల కోట్లు నాలుగు వేల కోట్లు అని కల్లబొల్లి మాటలతో మభ్య పెట్టే ప్రయత్నం చేస్తున్నారు అన్నారు. జగన్ మోహన్ రెడ్డిఅబ్బ రాజారెడ్డి కాలం నుంచే ఇన్ కం టాక్స్ కడుతున్నారు అని వారన్నారు. రైతుల కోసం దాదాపు 20 కోట్ల తో కట్టించిన కోల్డ్ స్టోరేజ్ ప్రారంభించి కూడా దాదాపు 18 నెలలు దాటుతున్న దాన్ని రైతులకు అందుబాటులో తీసుకురావడానికి ఏ మాత్రం కృషి చేయకుండా 18 నెలలు గడుస్తున్నా ఇంకా కాంట్రాక్టర్ ను నియమించడానికి టెండర్లు పిలిచినా మీ కమీషన్ లకు భయపడి ఏ కాంట్రాక్టర్ కూడా ముందుకు రాలేదు అని చెప్పడాన్ని బట్టి చూస్తే ఈ ప్రభుత్వం ఎంత చిత్తశుద్ధి తో ఉందో రైతులు గమనించాలి అని పేర్కొన్నారు. అన్ని రంగాల వారిని మోసం చేస్తూ ఇచ్చిన హామీలు అమలు చేయకపోవడం వల్ల కూటమి ప్రభుత్వంపై రాష్ట్ర ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో వైకాపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆరుద్ర నక్షత్రం సందర్భంగా హెూమాలు

ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: స్థానిక అగస్త్యేశ్వర స్వామి దేవాలయంలో ఆరుద్ర నక్షత్రం శంకర జయంతి విశేష సందర్భంగా శుక్రవారం ప్రాతః కాలం నుండి స్వామివారికి రుద్రాభిషేకాలు, అమ్మవారికి కుంకుమార్చనలు, శంకరాచార్యుల వారికి విశేషపూజలు, విశేషంగా గోపూజ, గణపతి, నవగ్రహ, ఉపగ్రహ, ఉప దేవత, మృత్యుంజయ మహా హెూమా లు అర్చక స్వాముల బృందం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ఈ.ఓ. కే.రామ చంద్రాచార్యులు, ఆలయ చైర్మన్ కొత్త మిద్దె రఘురామిరెడ్డి, పాలక మండలి సభ్యులు పాల్గొన్నారు.



సూర్య www.suryaa.com
KADAPA కడప జిల్లా
03 - 05 - 2025 శనివారం

## 4 న జరుగు వక్ఫ్ బోర్డు ర్యాలీకి సంపూర్ణ మద్దతు

### షాలోమ్ మిషన్ అద్యక్షులు పి గుర్రప్ప




కడప ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ వక్ఫ్ బోర్డు సవరణ బిల్లును వ్యతిరేకిస్తూ ఈ నెల 4 వ తేదీన కడప నగరంలో ముస్లిం మైనార్టీలు చేపట్టిన భారీ ర్యాలీకి తమ సంపూర్ణ మద్దతు ఇవ్వడమే కాకుండా పాస్టర్లు అందరూ పాల్గొనాలని షాలోమ్ మిషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు పి గుర్రప్ప కోరారు. శుక్రవారం సియోన్ పురంలో ఉన్న తన కార్యాలయంలో సంఘం పెద్దలు, సభ్యులు కలిసి సమావేశాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ .500 సంవత్సరాల క్రితం వక్ఫ్ బోర్డు సంబంధించిన ఆస్తుల ఆధారాలు చూపాలని అడగడం పాల కుల అవివేకమన్నారు.వక్ఫ బోర్డు కు సంబంధించిన మసీదు, దర్గాల ఆస్తుల్లో ప్రభుత్వ జోక్యం తగదని హితవు పలికారు. మనది లౌకిక ప్రజాస్వామ్య దేశమని ఇందు లో అన్ని మతాలు సమానమన్నారు. అయితే పాలక ప్రభుత్వాలు క్రైస్తవులపై వివక్ష చూప డం దారుణమన్నారు. నేడు మసీదు ఆస్తులు అడిగే ప్రభుత్వాలు రేపు క్రైస్తవ మిషన రీలకు చెందిన ఆస్తుల పై కూడా జోక్యం చేసుకోదనే గ్యారంటీ లేదన్నారు.కావున ముస్లిం మైనార్టీలు, క్రైస్తవ సంఘాలు కలిసి పెద్ద ఎత్తున పోరాటం చేయాల్సిన అవసరం ఉందని చెప్పారు ఈ సమావేశంలో పాస్టర్లు ఎ జయ కుమార్,డి జయా నంద్ ,బేరి జయరాజు.డీ వీ ప్రసాద్ రావు,డి ఏసురత్నం పాల్గొన్నారు

## గాలి వాన బీభత్సంతో అపార పంటనష్టం

### అరటి రైతులను పరామర్శించిన జనసేన నేత డా దాసరి రవిశంకర్



వేంపల్లె, మేజర్ న్యూస్: మండలంలో గాలి వాన బీభత్సంతో అపారంగా అరటి పంట నష్టం జరిగింది.దీంతో రైతులు లబోదిబో మంటున్నారు.గత బుధవారం ఉరుములు, మెరుపులతో కూడిన బలమైన గాలులతో వర్షం కురిసింది.దీంతో మండలం లోని వేంపల్లి,కుప్పాల పల్లె, నందిపల్లె.టి వెలమ వారి పల్లెతో పాటు ఆయా గ్రామాల్లో సాగుచేసిన అరటి పంట వందల ఎకరాల్లో నేలకూలింది.ఇది తెలుసుకున్న జనసేన పార్టీ పులివెందుల నియోజకవర్గ సీనియర్ నేత డా దాసరి రవిశం కర్ ఆ ప్రాంతాల్లోని రైతు లను కలుసు కొని అరటి పంట పొలాల ను పరిశీలించి వివరాలు నడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా దాసరి రవిశంకర్ మాట్లాడుతూ అరటి పంట ఎకరా కు రూ 2 లక్షల పైచిలుకు పెట్టుబడి పెట్టి సాగు చేసినట్లు తెలిపారన్నారు.ఒక వైపు ధరలు లేక పోవడం, మరోవై పు ప్రకృతి వైపరీత్యాల వల్ల తాము తీవ్ర ఇబ్బందులు ఎదురు కుంటు న్నట్లు తెలిపారని చెప్పారు.ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి రైతులకు న్యాయం చేసేందుకు కృషి చేస్తానని రవి శంకర్ హామీ ఇచ్చారు.ఎన్డీయే కూటమి ప్రభుత్వం లో రైతులకే కాకుండా అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. రవి శంకర్ వెంట లక్ష్మణ రెడ్డి,చెన్న క్రిష్ణా రెడ్డి, రమణయ్య, ఓబులేసు ఉన్నారు

## నారాయణపల్లెలో నాకా బందీ

### ఏడు వాహనాలు స్వాధీనం : ఎస్ఐ వినోద్ కుమార్



దువ్వూరు, మేజర్ న్యూస్: జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు శు క్రవారం మైదుకూరు రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శివశంకర్ నేతృత్వంలో, మైదుకూరు, దువ్వూరు చాపాడు పోలీసులు దువ్వూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని నారాయణపల్లె గ్రామంలో "నాకా బందీ" నిర్వహించారు. ఈ సందర్భంగా అనుమానిత ఇళ్లను తనిఖీ చేసి, సరైన రికార్డు లేని ఏడు వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ వినోద్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా సిఐ శివశంకర్ మాట్లాడుతూ గ్రామాల్లో కక్షలు, కార్పణ్యాలు మాని ప్రజలందరూ స్వేచ్ఛగా జీవించాలని సూచించారు. కార్యక్రమంలో స్థానిక పోలీస్ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# మళ్ళీ పెళ్లికి ఇంత ఆర్భాటం అవసరమా?

### మళ్ళీ శంఖు స్థాపన బదులు పూర్తి అయ్యాక అట్టహాసంగా ప్రారంభం చేయవచ్చు కదా?

### రాజ్య సభ మాజీ సభ్యులు, ఏపీసీసీ ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి



వేంపల్లె, మేజర్ న్యూస్: చెయ్యాలి చెల్లి పెళ్లి మళ్ళీ మళ్ళీ అన్నట్లుంది ప్రధాన మంత్రి మోడీ,ముఖ్య మంత్రి చంద్ర బాబు నాయుడు వ్యవహార సరళి అని రాజ్య సభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్. తులసి రెడ్డి ఎద్దేవా చేశారు. శుక్రవారం వేంపల్లి లో మీడియా సమావేశంలో మాట్లాడుతూ 2015 అక్టోబర్ 22 వ తేదీన విజయదశమి నాడు పార్లమెంటు మట్టిని, యమునా నది నీటిని తెచ్చి ప్రజా సమక్షం లో ఉద్దండ రాయుని పాలెం వద్ద అమరావతి రాజధానికి ప్రధాని మోడీ అట్టహాసంగా శంఖు స్థాపన చేసి ఢిల్లీని మించిన రాజధానిని ఆంధ్ర ప్రదేశ్ కు ఇస్తానని చెప్పిన విషయాన్ని తులసి రెడ్డి గుర్తు చేశారు. 10 సంవత్సరాలైంది.ఏమాత్రం పురోగతి లేదు.శంఖు స్థాపన చేసిన ఆనవాళ్లు కూడా లేవు. మాటలు కోటలు దాటాయి. తెడ్డు గడప దాట లేదు. ఈ రోజు మళ్ళీ రాజధాని అమరావతి కి ప్రధాని శంఖుస్థాపన చేస్తున్నారు. మళ్లీపెళ్లికి ఇంత ఆర్భాటం, అట్టహాసం అవసరమా? 5 లక్షల మంది జన సమీకరణ,6000 మంది పోలీస్ సిబ్బంది,4500 బస్సులు,వేలాది కార్లు, మజ్జిగ,నీరు,భోజనం ఇదంతా అవసరమా? డ్వాక్రా మహిళలను, ఉపాధి కూలీలను,విద్యార్థులను సమీకరించడం అవసరమా?అని తులసి రెడ్డి ప్రశ్నించారు. నిర్మాణాలు,పనులు పూర్తి చేసి ఒకే సారి అట్టహాసంగా ప్రారంభోత్సవాలు చేయవచ్చు గదా అని తులసి రెడ్డి అన్నారు.విభజన చట్టం సెక్షన్ 94 ప్రకారం రాజధాని లో సచివాలయం,రాజ్ భవన్, హైకోర్టు,అసెంబ్లీ భవనం, మౌలిక సదుపాయాలు కేంద్ర ప్రభుత్వం కల్పించాలి.కానీ మోడీ ప్రభుత్వం పిల్లికి భిక్షం వేసినట్లు 10 సంవత్సరాలలో కేవలం రు 2500 కోట్లు మాత్రమే ఇచ్చి చేతులు దులుపుకొంది.చంద్ర బాబు ప్రభుత్వం అప్పు తెచ్చి రాజధానిని నిర్మిస్తా అంటోంది.

**కాంగ్రెస్ డిమాండ్లు**

1.విభజన చట్టం ప్రకారం రాజధాని నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం గ్రాంట్ ఇవ్వాలి.
2.నేటి బహిరంగ సభలో రాష్ట్రానికి సంజీవిని లాంటి ప్రత్యేక హోదా గురించి ప్రకటించాలి.
3.రాయలసీమకు, ఉత్తరాంధ్రకు బుందేల్ ఖన్డ్ తరహా ప్రత్యేక అభివృద్ధి ప్యాకేజీ ప్రకటించాలి.
4.కడప జిల్లాలో సెయిల్ ఆధ్వర్యం లో ఉక్కు కర్మాగారం నిర్మాణాన్ని ప్రకటించాలి.
5.దుగరాజ పట్నం మేజర్ ఓడరేవు నిర్మాణాన్ని ప్రకటించాలి.

**అమిత్ షా మాటలు నీటి మూటలు**

ఉగ్ర వాదులను వేటాడి, వెంటాడి చంపుతామని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా చెబుతున్న మాటలు హాస్యాస్పదంగా వున్నాయని తులసి రెడ్డి అన్నారు. ఇవి ఉత్తర కుమార ప్రగల్భాలు అని,పిట్టల దొర ప్రసంగాలని తులసి రెడ్డి ఎద్దేవా చేశారు. కేంద్ర ప్రభుత్వం ఏ చర్య తీసుకున్నా పూర్తి మద్దతు ఇస్తామని కాంగ్రెస్ చెప్పింది. పహల్గాం లో అమాయక పర్యాటకులపై ఉగ్ర దాడి జరిగి 10 రోజులయింది. ఇప్పటి వరకు ఒక్క ఉగ్ర వాదిని కూడా పట్టు కోలేదు. స్వర్గీయ ఇందిరమ్మ తో పోలిస్తే ఈ విషయం లో మోడీ ప్రభుత్వం మరుగుజ్జులా కనిపిస్తోంది.ఇందిరమ్మ పాకిస్థాన్ దేశాన్నే రెండు ముక్కలు చేసింది.కానీ మోడీ ప్రభుత్వం ఒక్క ఉగ్ర వాదిని కూడా పట్టు కోలేదు అని తులసి రెడ్డి అన్నారు. ఇప్పటికైనా మాటలు తగ్గించుకొని చేతలు చూపించాలని తులసి రెడ్డి సూచించారు.

## వీఆర్ఏల మండల కమిటీ అధ్యక్షులుగా పెద్ద నారాయణ



చక్రాయపేట మేజర్ న్యూస్: మండల వీఆర్ఏల మండల కమిటీ అధ్యక్షులుగా పెద్ద నారా యణను ఎన్నుకున్నట్లు జిల్లా వీఆర్ఏల సంఘం అధ్యక్షులు నాగేందర్, ఉపాధ్యక్షులు వెంకట సుబ్బయ్య, జిల్లా కోశాధికారి వెంకట పతి, జిల్లా వర్కింగ్ ప్రెసి డెంట్ వెంకట రమణ తెలిపారు. శుక్రవారం జిల్లా వీఆర్ఏల కమిటీ ఆధ్వర్యంలో చక్రాయపేట మండలం వీఆర్ఏల మండల నూతన కమిటీ సమా వేశం ఏర్పాటు జరిగిందనీ వారు తెలిపారు. ఈ సమావేశంలో చక్రాయపేట మండలంలోని విఆర్ఏలు పాల్గొని మండల కమిటీ ఎన్నుకున్నారు. మండల గౌరవ అధ్యక్షులుగా జివెల్ నరసిం హులు, మండల ఉపాధ్యక్షులుగా రామచంద్ర, మండల ప్రధాన కార్యదర్శిగా కృష్ణయ్య, మండల కోశాధికారిగా వెంకట రమణ, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కేశవ ప్రసాద్ లను ఎన్ను కున్నారు. కార్యక్రమంలో వీఆర్ఏలు పాల్గొన్నారు.

## ముదిరెడ్డి పల్లెలో దాహార్తిని తీర్చిన రితీష్ కుమార్ రెడ్డి



కలసపాడు మేజర్ న్యూస్: మండలంలోని లింగారెడ్డి పల్లె గ్రామ పంచాయతీ, ముదిరెడ్డి పల్లి గ్రామంలో త్రాగునీటి సమస్యపై టీడీపీ యువ నాయకులు బద్వేలు యువ నేత రితేష్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా ఒక్క రోజు లోనే కొత్త బోర్వెల్ వేయించి సమస్యను పరిస్కరిం చారు. దీనిపై ముదిరెడ్డి పల్లె ప్రజలు రితేష్ రెడ్డికి ధన్యవాదములు తెలి పారు. మండలంలో ఏ సమస్య వచ్చినా తన దృష్టికి తీసుకువస్తే వెంటనే అధికా రులు దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తానని రితీష్ కుమార్ రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి మహబూబ్ బి టీడీపీ బూత్ కన్వీనర్ గాజులపల్లి రామ సుబ్బారెడ్డి, షేక్ అబ్దుల్ సాహెబ్, జిల్లెళ్ళ రామాంజనేయరెడ్డి దాదాన గురివిరెడ్డి, ప్రజలు పాల్గొన్నారు

## కిశోరి వికాసం బాలికల బంగారు భవిష్యత్తుకు పునాది

### ఐసిడిఎస్ సూపర్వైజర్ ఎర్రసాని వెంకటసుబ్బమ్మ

కమలాపురం మేజర్ న్యూస్ కమలాపురం మండల పరిధి లోని పెద్ద చెప్పలి గ్రామ సచివాలయంలో వేసవి సెలవులను సద్విని యోగం చేసుకునేలా కిశోర బాలికలకు వివిధ అంశాలపై అవగాహన కల్పించేలా కిశోరి వికాసం పేరుతో ప్రత్యేక కార్యక్రమాలకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. దీనిలో భాగంగా పెద్ద చెప్పలి లో, ఐసిడిఎస్ సూపర్వైజర్ ఎర్ర సాని, వెంకటసుబ్బమ్మ ఆధ్వర్యంలో శుక్రవారం కిషోర్ వికాసం కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సామాజిక అంశాలపై అవగాహనతోపాటు విద్య, వైద్యం, నైపుణ్యం, క్రీడలు, చట్టాలపై అవగాహన కార్యక్రమాలతో పాటు వారిలో ఆత్మస్థైర్యం పెంపొందించడమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం అన్నారు. మొదటి రోజు కిశోర బాలికల పరిచయ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ నెల 6వ తేదీన రుతు క్రమ పరిశుభ్రత, లైంగిక విద్య,9న బాల్య వివాహాల పునరుత్పత్తి ఆరోగ్యం- ప్రభావాలు,13న పిల్లల హక్కులు, లైంగిక వేధింపుల నుంచి రక్షణ, ఫోక్సో చట్టం, 16న కౌమార దశలో రక్తహీనత, 20న లింగ అసమానత, ఆడపిల్లల పట్ల వివక్ష,23న విద్య కెరీర్ పై సూచనలు, నైపుణ్య ప్రాముఖ్యత,27న సైబర్ రక్షణ, ఆన్లైన్ భద్రత సమస్యలు,30న ఆర్థిక అంశాల నిర్వహణ, జూన్ 3న బాలికల నాయకత్వ లక్షణాలు, సాధికారత, 6న క్రీడలు, యోగా, వ్యాయామం, 10న బాల్య వివాహాల సమస్యలు- నిర్మూలన వంటి అంశాలపై అవగాహన కల్పిస్తామని తెలియజేశారు. కార్యక్రమంలో మహిళా పోలీస్, ఏఎన్ఎం, అంగ న్వాడి టీచర్లు, ఆశా కార్యకర్తలు, కిషోరి బాలికలు పాల్గొన్నారు.